
గు

సం

పిన

## డా.తెల్లం వెంకట్రావ్ గెలుపులో

# భాగస్వామ్యం కావాలి..



దుమ్ముగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి

దుమ్ముగూడెం మండల ముద్దుబిడ్డ ఆదివాసి విద్యావంతుడైన పేదల వైద్యుడు భద్రాచలం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయంలో యువత కీలక బాగా స్వామ్యం కావాలని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ పిలుపునిచ్చారు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో డాక్టర్ తెల్లం వెంకట్రావుకి మద్దతు తెలిపేందుకు దుమ్ముగూడెం మండల యూత్ సమావేశంలో ఆదివారం సీతానగరం గ్రామంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తాతా మధు సుధన్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు లు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయంలో మేము బాగా స్వాములం అవుతామని పార్టీలకు అతీతంగా మండల యువత ముందుకు రావడం విజయానికి తొలి సంకేతమని ఆశ భవాని వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు యువతకు క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మండలాలలో కోట్ల రూపాయలు వెచ్చించి క్రీడా మైదానాలు పరికరాలు క్రీడా సామగ్రి అందించడం జరుగుతుందని తెలిపారు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి వైపు పయనించాలంటే యువత సామాజిక మాధ్యమాలలో వాట్సాప్ లలో కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ తెల్లం వెంకట్రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తమ స్నేహితులకు బంధువులకు విస్తృతంగా సందేశాలు పంపాలని విజ్ఞప్తి చేశారు



## కావ్య హాస్పిటల్స్‌లో

# ఆధునిక వైద్య సేవలు



◆కావ్య హాస్పిటల్లో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ డయాబెటాలజి, ఎండోక్రైనలజి సేవలు ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పెరుగుతున్న సాంకేతిక రంగాన్ని అందిపుచ్చు కుంటూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని కావ్య హాస్పిటల్లో అత్యాధునిక పరికరాలతో సులభతరమైన వైద్య సేవలను క్షణాల్లో అందించేందుకు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ వైద్యురాలిగా పలు ప్రశంసలు, అవార్డులు పొందిన ఏకైక మహిళా వైద్యురాలు..డాక్టర్ కావ్యాచంద్ యాలముడి అని, ఆమె వైద్యసేవలు భేష్ అంటూ.. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. వైద్యరంగ%శీ%లో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూనే మెరుగైన వైద్య సేవలను అందిస్తూ.. ఎండోక్రైనాలజి విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన దైనందిత జీవనంలో వత్తిడిలోనూ కాకుండా తగిన ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటిస్తే మేలని డాక్టర్ కావ్యా



చంద్ యాలముడి అన్నారు.. ఆరోగ్య పరంగా ఏమైనా సందేహాలు, మధుమేహం పట్ల జాగ్రత్తలు, వాటు ఆహార నియమాలు తదితర అంశాలపై తాను తన హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమే తెలిపారు..లితొలుత పలు వైద్య పరికరాలను వారు ప్రారంభించారు. తొలి వైద్య పరీక్షను ఎంఎల్సి తాతా మధు స్వయంగా చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో కావ్యా హాస్పటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు. జర్నలిస్ట్ జానిపాషా, ప్రసూన పారుపల్లి, రోజారాణి, రాధాకృష్ణ, పిట్టల శ్రీకాంత్, బీ వెంకటేశ్వర రావ్, రబ్బానీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.